# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 28 | జూన్ | 2024

పేజీలు: 5


## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసిన సంపత్ గౌడ్

భువనగిరి,రూరల్ జూన్ 28 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ యువ నాయకుడు,సుర్వి సంపత్ గౌడ్ మాజీ,ముఖ్యమంత్రి కెసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ లో మళ్ళీ మన రాజ్యం రాబోతుందని ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పోరాటాలు చేయాలనీ అన్నారు.



## దేశ వ్యాప్తంగా జూలై 1 నుండి అమలు కానున్న

# నూతన చట్టాలు

**నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు**

**ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి**

**నల్లగొండ జిల్లా పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




నల్లగొండ జూన్ 27(ప్రజాజ్యోతి): నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో నందు దశల వారిగా ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొని ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లాలోని ప్రతి అధికారులు మరియు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత(బి యన్ యస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బి యన్ యన్ యస్),భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించ గలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహ న రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదుల ను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్, వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరిం చవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ..మిగతా 2లో



**జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, ప్రొఫెసర్లు,విభాగాల అధిపతులు, సిబ్బంది నిరసనపై**

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివరణ

నల్లగొండ జూన్ 27(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేసేందుకు జిల్లా అధికారులకు అధికారం లేదని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి మాత్రమే తనిఖీ చేయాలని, జిల్లా ఆస్పత్రిని జిల్లా అధికారులు తనిఖీ చేసే విధంగా జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, ఆసుపత్రిలో ఇతర డిపార్ట్మెంట్ల అధికారుల జోక్యం తమపై వద్దని గురువారం జిల్లా ఆస్పత్రి వద్ద డాక్టర్లు, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది నర్సులు నిరసన వ్యక్తం చేసిన విషయంపై జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తక్షణమే స్పందించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్రను ఈ విషయంపై తక్షణమే ఆసుపత్రిని సందర్శించి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారం ..మిగతా 2లో

# సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**ఆరోగ్య రహిత జి.పి లుగా తీర్చిదిద్దాలి**

**అన్ని పిహెచ్‌సిలలో మందులు,టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలి**

**వన మహొత్సవానికి మొక్కలు సిద్ధంగా ఉంచండి**

**అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 27(ప్రజాజ్యోతి):ఆరోగ్య రహిత జి.పి.లుగా తీర్చిదిద్దటమే మన ముందున్న లక్ష్యమని అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, జి.పి. కార్యదర్శులు, మెడికల్ అధికారులతో జి.పి.లపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున ..మిగతా 2లో





# దేశ వ్యాప్తంగా జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు

మొదటి పేజీ తరువాయి...

ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ఎస్బి డిఎస్పీ రమేష్,నల్గొండ డియస్పి శివ రాం రెడ్డి, డి.సి.ఆర్బీ డిఎస్పీ సైదా, సిఐలు రాఘవరావు, కరుణాకర్, మహాలక్ష్మయ్య, సైదులు ఎస్సైలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు, ప్రొఫెసర్లు,విభాగాల అధిపతులు, సిబ్బంది నిరసనపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వివరణ

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నిరసన వ్యక్తం చేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు విభాగాల అధిపతులతో మాట్లాడుతూ ప్రధానాస్పత్రిలో శానిటేషన్, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సేవల పై మాత్రమే జిల్లా అధికారులు పరిశీలన చేసి సమాచారం ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, అంతేకానీ డాక్టర్లు, ప్రొఫెసర్ల పనితీరు వారి వృత్తి పై కాదని అలాగే వారి పై ఎలాంటి నియంత్రణ అధికారాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఓపి స్పెషాలిటీ వార్డులకు సంబంధించి డాక్టర్ల హాజరు రిజిస్టర్ల పరిశీలన మాత్రమే చేయమని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగిందని డాక్టర్లకు సంబంధించి వారి వృత్తికి సంబంధించి వారిపై ఎలాంటి ప్రశ్నలు అడగడం, లేదా ఇతర నియంత్రణకు ఎవరికి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు ఆసుపత్రిని సందర్శించిన సమయంలో వైద్యుల హాజరు పట్టికను మాత్రమే చూస్తారని, ముఖ్యంగా పరిపాలనలో అంతర్భాగమైన అన్ని విభాగాలలో, వార్డులలో పారిశుద్ధ్యం సరిగా ఉన్నది లేనిది అన్నిటిని పరిశీలించి నివేదిక ఇస్తారని తెలిపారు. అలాగే రేడియాలజికి సంబంధించి ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ స్కానింగ్, సిటి స్కానింగ్, ఈసీజీ యూనిట్ లను పరిశీలించి ఆరోజు అప్పటివరకు ఎంతమందికి సేవలు అందించడం జరిగింది, అక్కడ ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరిశీలించి కలెక్టర్ కు నివేదిస్తారని పేర్కొన్నారు. డయాగ్నస్టిక్ సంబంధించి ఆరోజుజిల్లా అధికారి జిల్లా ఆస్పత్రిని సందేశించే సమయానికి ఎన్ని టెస్టులు చేయాలి ఆ సమయానికి ఎన్ని జరిగాయో పరిశీలిస్తారే తప్ప, ఎవరిని ప్రశ్నించడం జరగదని పేర్కొన్నారు. ముందు వచ్చిన వారికి ముందు సేవలు అందిస్తున్నది లేనిది పరిశీలిస్తారని తెలిపారు. అలాగే రోగుల భోజనం సంబంధించి వంటగది శుభ్రంగా ఉందా లేదా.....? భోజనశాల శుభ్రంగా ఉన్నది లేనిది పరిశీలిస్తారని, భోజనానికి వాడుతున్న కిరాణా సామాగ్రి, కూరగాయలు, పప్పు దినుసులు వంటివి తాజాగా ఉన్నది లేనిది, నిలువ ఉన్నవాటిని వాడుతున్నది




లేనిది తనిఖీ సందర్భంగా జిల్లా అధికారులు పరిశీలించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ముఖ్యమైన వార్డులలో పారిశుధ్యం సరిగా ఉన్నది లేనిది, రోగులకు సంతృప్తికరంగా ఉన్నది లేనిది, ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే పరిశీలించి జిల్లా కలెక్టర్ కి తెలియజేస్తారని పేర్కొన్నారు.

ఓపిలో ఆరోజు అప్పటివరకు ఎంతమంది వచ్చారు. డాక్టర్లు వారిని చూసి పంపడానికి ఎంత సమయం తీసుకుంటున్నది, అవసరమైన రోగులకు వీల్ చైర్లు, స్ట్రేచర్ వంటివి ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సహాయకుల పనితీరును మాత్రమే పరిశీలించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నదే జిల్లా యంత్రాంగం తపన అని అందుకుగాను సౌకర్యాల కల్పన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా అధికారులను పరిశీలనకు నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లా అధికారులకు ఇచ్చిన ఉత్తర్వులు సైతం కేవలం వీటన్నిటి పై పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ప్రొఫార్మా డిజైన్ చేసి చెక్ లిస్ట్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. డాక్టర్ల గదులు వారి సేవలపై ఎలాంటి తనిఖీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. హాజరు విషయం తప్ప డాక్టర్ల పై తనిఖీ ఉత్తర్వులలో ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెల్లడించారు. హాస్పిటల్లో అందరికీ ఉపయోగపడేలా జిల్లా యంత్రాంగానికి అవసరమన్న ఉద్దేశంతోనే జిల్లా అధికారుల సహాయాన్ని తీసుకోవడం జరిగిందని, డాక్టర్లకు సంబంధించి వారి పనితీరు మరియు వారి వృత్తిపరమైన విషయాలలో జోక్యానికి సంబంధించి ఎలాంటి అజమాయిషి చేయడం లేదని వెల్లడించారు.

ఈ విషయాలన్నీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆసుపత్రి డాక్టర్లు, పర్యవేక్షకులు, డిసిహెచ్ఎస్ అందరి సమక్షంలోని తెలియజేయడం జరిగింది.

ఈనెల 21న జిల్లా కలెక్టర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, డిఎం అండ్ హెచ్ ఓ మరియు డి సి హెచ్ ఎస్, డాక్టర్లు, ప్రొఫెసర్లు, వివిధ విభాగాల అధిపతులతో ప్రభుత్వ ప్రధానాస్పత్రి పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో సౌకర్యాల కల్పనతో పాటు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ప్రతిరోజు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణ కు నియమిస్తే ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు అని నిర్ణయించడం జరిగిందని, ఆరోజు ఈ విషయంపై డాక్టర్లు కానీ, ప్రొఫెసర్లు కానీ, అదేవిధంగా విభాగాల అధిపతులు సైతం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

జి.పి.లలో ఎక్కడకూడా జ్వరాలు,అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులతో పాటు గ్రామ,మండల స్థాయి అధికారులు కలిసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు.అలాగే అన్ని పి.హెచ్.సి లలో మందులు,టెస్టింగ్ కిట్స్, వైద్యాధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోజులకు వైద్య సేవలందించాలని సూచించారు.ప్రతి పి.హెచ్.సి లో ఓ.పి శాతం పెరగాలని అలాగే డెంగ్యూ,మలేరియా,వైరల్ ఫివర్స్ ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా జి.పి.లలో రోజువారీ పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని,వాటర్ ట్యాంక్ లను క్లోరినేషన్ చేపట్టాలని,వర్షం నీరు, మురుగు నీరు నిల్వను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు ఉదయం పూట వాహనాల ద్వారా మెసేజ్ రూపంలో అందించాలని సూచించారు.దోమలు ఉత్పత్తి కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని,గంబుషియా చేప పిల్లలు అవసరం మేరకు తెప్పించటానికి ప్రతిపాదనలు అందించాలని సూచించారు.జి.పి. లలో ఫాగింగ్,స్ప్రెయింగ్ తప్పక చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా త్రాగునీరు, వర్షపు,మురుగు నీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు.జి.పి.ల ద్వారా చేసిన పనులకు చెల్లింపులు,వసూళ్లు ఎప్పటికప్పుడు జరగాలని సూచించారు. అదేవిధంగా పూర్తి అయిన జి.పి లలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని,పూర్తి కానీ భవనాల పనులను పూర్తి చేయాలని తెలిపారు.పల్లె ప్రకృతి వనాలు,వైకుంఠ దామాలు,సెగ్రిగేషన్ కేంద్రాల పై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు,పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందాలని అలాగే కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని సూచించారు.జిల్లాలో వచ్చే జూలై ఒకటి నుండి వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభం కానున్నందున జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలని,అన్ని నర్సరీలలో మొక్కల వివరాలు అందించాలని సూచించారు.

## మహిళ శక్తి పథకం

ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన మహిళ శక్తి కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని వారిలో కుట్టు కేంద్రాలు, పౌల్ట్రీ మత్స్య విక్రయ అవుట్లెట్లు,టెంట్ హౌస్ లు,మీసేవ



కేంద్రాలు,మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో 4 లేదా 5 లబ్ధిదారులను గుర్తించి శిక్షణ ఇవ్వాలన్నారు.జిల్లాలో 11,000 మందికి ఈ పథకం ద్వారా ఆర్థిక బలోపేతం చేయవచ్చున్నారు.ఎం జి ఎనర్జీ ఎస్ కింద చేపట్టిన పనులు పంచాయతీ సెక్రటరీలు కొన్నిచోట్ల సరిగా పాల్గొనడం లేదని,పనులు పూర్తయిన వాటికి ఎఫ్ టి ఓ లు జనరేట్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జూలై 1 నుండి

## వన మహోత్సవం

కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపిడీవోలు, ఎంపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ నర్సరీలను పరిశీలించాలని, జిల్లాలోని 115 సంపద వనాలలో అక్కడక్కడ చనిపోయిన మొక్కల చోట కొత్త మొక్కలను నాటాలని చూడడానికి అందంగా ఉండాలన్నారు.బీట్ ఆఫీసర్ తో టెక్నికల్ గైడెన్స్ ఇప్పించాలని కలెక్టర్ డీఎఫ్ఓకు ఆదేశించారు.

## స్వచ్ఛ భారత్ మిషన్

ద్వారా కొత్తగా వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారులను గుర్తించాలని,అలాగే సోప్పిట్స్ కమ్యూనిటీ సో పీట్స్ ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన పరచాలన్నారు.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అలాగే కమ్యూనిటీ సెంటర్స్ ఏర్పాటు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిగా పనిచేసే అధికారులకు సిబ్బందికి అండగా ఉంటానని విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండి విధులు నిర్వహించకపోతే అట్టి వారిపై చర్యలు తీసుకుంటానని,ఆకస్మికంగా గ్రామపంచాయతీలు పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పి సి.ఈ. ఓ వివి అప్పారావు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,పి.డి. మధుసూదన రాజు,డి.పి.ఓ సురేష్ కుమార్,ఏ డి ఎం హెచ్ ఓ నిరంజన్,ఎంపీడీఓ లు,కార్యదర్శులు,ఎం పి ఓ లు,ఏ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

## పనులపై అధికారులతో సమీక్ష





మిర్యాలగూడ, జూన్ 25,(ప్రజాజ్యోతి): దామరచర్ల మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను గురువారం జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సందర్శించారు.పనుల పురోగతిపై ఆయన వైటిపిఎస్ ఉన్నతాధికారులతో సమీక్షించారు.పనులు నడుస్తున్న తీరును అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. పనులు జరిగే ప్లాంట్ కు వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. థర్మల్ పవర్ స్టేషన్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే పరిష్కరించాలని మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావును ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల థర్మల్ పవర్ స్టేషన్‌లో పనిచేసే కార్మికులు జ్వరాల బారిన పడుతున్నారని పత్రికలలో వచ్చిన వార్తలకు స్పందించిన జిల్లా కలెక్టర్ కార్మికులు జ్వరాల బారిన పడకుండా చూసుకోవాలని, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్లాంట్ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.వై టి పి ఎస్ కు సంబంధించి భూసేకరణ బకాయిలు ఉన్నట్లయితే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్డీవో ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాట వై టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య,మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, వై టి పి ఎస్ డిఎస్పి తదితరులు ఉన్నారు .

# ధరణి ,ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

## తాహాసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



దామరచర్ల,( మిర్యాలగూడ ), జూన్ 27,( ప్రజా జ్యోతి ) : ధరణి, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం దామరచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ధరణి దరఖాస్తుల పరిష్కారంతోపాటు, ప్రజావాణి పిటిషన్ల పరిష్కారాన్ని పరిశీలించారు.ధరణిలో దరఖాస్తులను ఎలా పరిష్కరిస్తున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తహసిల్దార్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సంరక్షించడంలో తహసిల్దార్ చొరవను అభినందించారు. ముఖ్యంగా ఆరు కోట్ల రూపాయల విలువ చేసి ప్రభుత్వ భూమి చుట్టూ కంచవేసి రక్షణ చర్యలు చేపట్టడం పట్ల ఆయన అభినందించారు.జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, దామరచర్ల తాహాసిల్దార్ జవహార్ లాల్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు

## జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి.

భువనగిరి,జూన్ 27 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఈనెల 29వ తేదీన ఉదయం ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు. 35 సంవత్సరాల లోపు యువకులకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్ 28 ఖాళీలకు పదవ తరగతి అర్హతతో 15000 జీతంతో పాటు ఇతర అలవెన్స్,గ్రూప్ లీడర్స్ రెండు ఖాళీలకు గాని డిగ్రీ అర్హత 24 వేల రూపాయలతో పాటు ఇతర అలవెన్స్లు,ఉంటాయి.

టీం లీడర్ ఒక పోస్ట్ గాను డిగ్రీ అర్హత సీన్స్ లో రెండు సంవత్సరాలు,అనుభవం ఉండాలని వారికి ఆరు లక్షల రూపాయల జీతం ఒక సంవత్సరానికి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థుల ఈనెల 29 వ తేదీన తమ యొక్క విద్యార్హతల,సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.



# జారిన ఆర్టీసీ బస్సు.. తప్పిన ప్రమాదం

## ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

చింతలపాలెం జూన్ 27 (ప్రజా జ్యోతి) :- చింతలపాలెం మండలంలో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం గతంలో రైతులు పంట పొలాలకు నల్ల మట్టి తోలిన క్రమంలో ఆ నల్ల మట్టి రోడ్లపై పడి నిన్న రాత్రి నుంచి కురుస్తున్న వర్షం కారణంగా చిత్తడి గా మారింది, ఈ క్రమంలో కోదాడ నుండి కిష్టాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు శోభనాద్రి గూడెం టర్నింగ్ వద్ద బస్సు టైర్లు ఒక్కసారిగా జారీ బస్సు రోడ్డుకు అడ్డంగా తిరగడంతో బస్ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇష్టారాజ్యంగా మట్టి తోలకాలు జరపడంతో రోడ్లపై మట్టి కుప్పలు పడి వర్షానికి బురదగా మారి ప్రమాదాలకు కారణం అవుతున్నాయని స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు.

# అజయ్ మెమోరియల్ ఫౌండేషన్‌చే విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ




రాజాపేట, జూన్ 27(ప్రజా జ్యోతి) అజయ్ ఫౌండేషన్ కాచారం ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, మరియు అంగన్వాడీ విధ్యార్థులకు అజయ్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో స్కూల్ బ్యాగులు మరియు ప్లేట్స్ మరియు పలకలు పంఫీణీచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు స్కూల్ స్టాప్ పాల్గొనడం జరిగింది..

# దేవరకొండలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

## దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎన్విటి





దేవరకొండ, జూన్ 27(ప్రజా జ్యోతి ) దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు విద్యాశాఖ, పోలీస్ శాఖ మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించి ర్యాలీ తీశారు. దేవరకొండ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి, డిండి చౌరస్తా వరకు ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని డి.ఎస్.పి గిరిబాబు , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి , ఎమ్మార్వో సంతోష్ కుమార్, సీఐ నరసింహ, అందరితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం ర్యాలీగా డిండి చౌరస్తా వరకు శ్లోకాలతో నడుచుకుంటూ వెళ్లి, అక్కడ డీఎస్పీ గిరిబాబు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం ఎంతో దురదృష్టకరమని, ముఖ్యంగా అతి చిన్న వయసులోనే ఇలాంటి మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడటం అనేది దురదృష్టకరమని, దానికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని, తాము కొన్ని స్పెషల్ బృందాలను తయారు చేసి ప్రతి కాలేజీకి, స్కూలుకు వెళ్లి మాదకద్రవ్యాల పైన అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ యొక్క అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎస్సై సైదులు, మరియు సిబ్బంది, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, కరుణాకర్, తాళ్ల సురేష్, బైట్ కంప్యూటర్ మొహమ్మద్, పగిడిమర్రి శ్రీనివాస్ ,వంగూరు వెంకటేశ్వర్లు, వెంకటేష్ ,కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, సన్నీ ,సవేర్ ,సాయి, అన్వర్, పీఈటీలు జె చంద్రయ్య ,నాగరాజు ,రజిత, రామ్ చందర్, మురళి, రవి, వివిధ పాఠశాలల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, కళాకారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సుధీర్

నడిగూడెం, జూన్ 27, ప్రజా జ్యోతి: ప్రజలకు సేవ చేయాలనే తపనతో అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడి తనకు ఉన్నదాంట్లో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల అందరికీ అందుబాటులో ఉండే నడిగూడెం గ్రామానికి చెందిన యువకుడు వేపూరి సుధీర్ మరో మారు తన మానత్వాన్ని చాటుకున్నారు విజయవాడ హైదరాబాద్ నేషనల్ హైవే మునగాల మండలం మాధవరం మొద్దుల చెరువు రోడ్డు మార్గాల్లో గురువారం ద్విచక్ర వాహనాన్ని విజయవాడకు వెళు తున్న ఇటిగ కారు అతివేగంగా ఢీకొట్టడంతో మునగాల మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన వీరబాబు తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరుగుతుండగా భయపడి చూసి చూడనట్లుగా ఎవరు పట్టించుకోకపోవడంతో అటుగా వెళుతున్న సుధీర్ వెంటనే స్పందించి సిఐ ఎస్ఐ పోలీసులకు 108కు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని వెంటనే 108 వాహనంలో స్థానికులతో కలిసి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు 108 పోలీసులకు సమాచారం ఇచ్చి మానవత్వం చాటుకున్న యువకుడు సుదీర్ ను పోలీసులు అభినందించారు ప్రతి ఒక్కరు సమాజం పట్ల సేవ గుణం మానవత్వం కలిగి ఉండాలని ఎవరికైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు 100, 108 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు...

# పారుపల్లి పాల సంఘం చైర్మన్‌గా జూకంటి వీరయ్య

రాజపేట, జూన్ 27 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలం పారుపల్లి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ గా జుకంటి వీరయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నూతన డైరెక్టర్లుగా చిన్నం బాలరాజు, రాంపల్లి నాగయ్యలను ఎన్నుకున్నారు. మా ఎన్నికలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాలే నర్సింలు, డైరెక్టర్లు యాకయ్య, మహేందర్ ,మహేష్, నాగేషమ్మ ,బిక్షపతి, వీరయ్య, రాపోలు లక్ష్మారెడ్డి, గౌరబక్కయ్య సీతాల వీరయ్య, నవీన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# అంతర్ రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## 5గురు నిందితులనుండి 2.1కేజీల గంజాయి, 3600టాబ్లెట్స్, 2వేల నగదు, మొబైల్ స్వాధీనం



మిర్యాలగూడ, జూన్ 27,( ప్రజా జ్యోతి ) : ఆంధ్రప్రదేశ్ నుండి మిర్యాలగూడ కు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ఐదుగురు ముఠా సభ్యులను మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. టూ టౌన్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన బత్తుల కుమారి వద్దనుండి మిర్యాలగూడ పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన చలసాని కోటేశ్వరరావు, సంపత్ అశోక్, ఇందిరమ్మ కాలనీకి చెందిన నేనావత్ అశోక్, నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ చెందిన మహమ్మద్ షంషేర్ లు కొంతకాలంగా తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు



చేసి సరిహద్దు దాటించి మిర్యాలగూడ పట్టణంలో మరికొందరికి ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, గురజాల నుండి మత్తును కలిగించేందుకు పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను పెద్ద మొత్తంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ యువతను మాదకద్రవ్యాల బానిసలుగా మారుస్తున్నారని తెలిపారు. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు గురువారం పట్టణంలోని వై జంక్షన్ సమీపంలోని షోరూం వెనుక భాగంలో ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో కొందరు గంజాయి విక్రయాలు చేస్తున్నారన్న పక్కా సమాచారంతో టూ టౌన్ సీఐ పి.నాగార్జున ఆధ్వర్యంలో సిబ్బందితో మెరుపు దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రెండు కేజీల 100 గ్రాముల గంజాయి, 3600 టాబ్లెట్లు, 2వేల నగదు, ఒక మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా ఛేదించిన టూ టౌన్ సిఐ నాగార్జున, ఎస్సైలు బి రాంబాబు, ఎస్ కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కే కళ్యాణ్, పి బాలకృష్ణ, పి ధనంజయ, డి రాగ్యానాయక్, ఎండి అక్బర్ బాషా, ఏం రామకృష్ణ, డి శ్రీనివాసులను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి కె రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను ఉక్కుపాదంతో అణిచివేస్తామన్నారు. ఇటీవల స్వల్ప వ్యవధిలోనే మూడు అంతర్రాష్ట్ర గంజాయి ముఠాలను అదుపులోకి తీసుకొని, 24మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

## రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి

నల్గొండ జూన్ 27, (ప్రజా జ్యోతి ): విఠల్ హాస్పిటల్ వార్షికోత్సవం సందర్భంగా హాస్పటల్లో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రకాశ బజార్లో ఉన్న విఠల్ హాస్పిటల్ 9వ వార్షికోత్సవాన్ని కి ముఖ్యఅతిథిగా పాల్గొని ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు, డాక్టర్ విటల్ బాబుతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు సూచించారు. అనంతరం డాక్టర్ విటల్ బాబు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎవరికైనా పాముకాటు తేలుకాటుకు గురైన హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేదని కానీ ఇప్పుడు తమ ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తున్నామని అన్నారు.




కోవిడ్ సమయంలో కూడా ఎంతోమందికి నాణ్యమైన వైద్యం అందించి మామూలు స్థాయికి తీసుకొచ్చామని అన్నారు. ఆసుపత్రి వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తున్నామని అన్నారు. ఎవరికైనా ఆపద సమయంలో మందులు టానికులు దొరుకుతాయి గాని రక్తమనేది దొరకదు అన్నారు. అందుకే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుధాకర్, డాక్టర్ మూర్తి, డాక్టర్ పద్మ,చిలుకూరి పరమాత్మ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ చంద్రశేఖర్, శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లలో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలి




## సీడీపీవో ఉదయ

కొండమల్లేపల్లి, జూన్ 27 ,ప్రజా జ్యోతి: అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలని సిడిపిఓ ఉదయ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి రైతు వేదిక కార్యాలయంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు .శిక్షణలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా నైపుణ్యాలు పెంపొందించే అంశాలను అవగాహన పరుస్తామన్నారు .ఈకార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ లావణ్య , కమలాబాయి,ఏసిడిపిఓ సరళ ,అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యం సాయం

రాజాపేట, జూన్ 27 (ప్రజాజ్యోతి) : రాజాపేట మండల కేంద్రం (బంటు గూడెం) కి చెందిన గొల్లన నరసమ్మ అనారోగ్యాలతో మరణించగా గురువారం ఆమె కుటుంబానికి రేగు సిద్దులు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ , గజ్జెల రాజు,కర్రె కనకయ్య, పాండవుల బిక్షపతి, గొల్లెన రవి , ఎల్మ రాజు,స్వామి ,బిక్షపతి, నర్సింలు , పెంట ఐలయ్య ,సోమయ్య , ప్రశాంత్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండలో నాటు సారా బట్టిల ధ్వంసం

**200 లీటర్ల బెల్లం పానకం పారబోత**
**10 లీటర్ల నాటు ద్వారా స్వాధీనం**
**ఇద్దరి గిరిజనులపై కేసు నమోదు**
**ఆప్కారి పోలీస్ శాఖల ఉమ్మడి దాడులు**

సంస్థాన్ నారాయణపురం, జూన్ 27, (ప్రజా జ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గిరిజన తండాల్లో ఆప్కారి, పోలీస్ శాఖల ఆధ్వర్యం లో ఉమ్మడిగా నాటసార బట్టిలపై ఉమ్మడి గా దాడులు నిర్వహించారు. రాచకొండ లోని కడీలబావి తండా పరిధిలో నాటు సారాయిని తయారు చేసే స్థావరాలపై మూకుమ్మడి దాడి చేశారు. సారా తయారీకి సిద్ధంగా ప్లాస్టిక్ డ్రమ్ములలో ఉన్న సుమారు 200 లీటర్ల బెల్లం పానకంను పారబోశారు. 10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు తయారీదారులపై కేసులు



నమోదు చేశారు. గురువారం ఉదయం ఆకస్మాత్తుగా గిరిజన తండాలపై పోలీసులు, ఆప్కారి శాఖల దారుల తో కడీల భావి తండాలోని గిరిజనులంతా అవాక్కయ్యారు. కొందరు నాటు సారా తయారీదారులు తండా విడిచి పారిపోయారు. అనంతరం కడిన భావి తండా




లోని గిరిజనులకు నాటు సారాయి వలన కలిగే కష్టనష్టాలను తెలియజేశారు. ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ నాటు సారా తయారీపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డిటిఎఫ్ సీఐ రాధాకృష్ణ, రామన్నపేట ఆప్కారి సిఐ బాలాజీ నాయక్, ఎస్సై శంకర్, సంస్థాన్ నారాయణపురం పోలీస్ ఎస్ఐ జగన్ రెండు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్సియులో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులు, అక్రమ సస్పెన్షన్ నిరసిస్తూ విసీ దిష్టిబొమ్మ దగ్ధం

ిర్యాలగూడ, జూన్ 27,( ప్రజా జ్యోతి ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సియు) లో ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను, విధించిన సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలని, వైస్–ఛాన్సలర్ నియంతృత్వ పోకడలను నిరసిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కిరణ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ, వి సి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లడుతూ విద్యార్థులు హక్కులు తెలియజేయడానికి విద్యార్థులు ఎన్నుకున్న యూనివర్శిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అతీక్ అహ్మద్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జ్ తో పాటు మరో 8 మంది విద్యార్థుల పై 6 నెలలు సస్పెన్షన్, పదివేల రూపాయలు ఫైన్ విధించడం విద్యార్థుల చదువులకు నష్టం కల్గించే చర్యలని ఆయన అభిప్రాయపడ్డారు. విసి నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సస్పెన్షన్ చేసిన విద్యార్థులు అట్టడుగున ఉన్న నిరుపేద సామాజిక నేపథ్యం ఉన్న కుటుంబాల నుండి వచ్చిన వారని, విద్యార్థుల




సమస్యలపై పోరాడుతున్న విద్యార్థులను సస్పెన్షన్ చేయడం కాకుండా, వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ యూనివర్శిటీలో 8 యేండ్ల క్రితం రోహిత్ వేములను కూడా ఇదే రకంగా సస్పెన్షన్ గురి చేసి హత్య చేసిందని తెలిపారు. తక్షణమే విద్యార్థులపై విధించిన సస్పెన్షన్ రద్దు చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని, ఛలో హెచ్సియు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్ యూనివర్శిటీ విద్యార్థి నాయకులపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి న్యాయం చేయాలని, వారికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ దామచర్ల మండల కార్యదర్శి వీరన్న, సిపాయి, తరుణ్, సాయి, రఘు, మహేష్, కళ్యాణ్, కార్తీక్, కవిత, కావ్య, ప్రసన్న, మధుమతి, నవ్య పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంబాలు తొలగింపు



భువనగిరి,జూన్ 27 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ లో ప్రమాదకరం గా విద్యుత్ స్థంబాలు ఉన్నాయని.తరచూ విద్యుత్ వైర్లు తెగిపడడం తో ఇబ్బంది గా ఉందని మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి చెప్పిన వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి స్తంభాలను తొలగించి వేరే చోట మార్చడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యను తీర్చిన ఎమ్మెల్యే కు కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం కాలనీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్‌గా ఎ.శ్రీనివాస్

మిర్యాలగూడ, జూన్ 27,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గా ఎ.శ్రీనివాస్ ను బదిలీ చేస్తూ టీజీఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ ఫారుక్ అలీ ఆదేశాలు ఈ నెల 26న జారీ చేశారు. సిరిసిల్ల సెస్ డివిజనల్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఆయనను మిర్యాలగూడకు బదిలీ చేశారు. నూతన డిఇ శుక్రవారం ఉదయం ఇన్చార్జి డిఇ ఎస్.వెంకటేశ్వర్లు నుండి బాధ్యతలు తీసుకోనున్నారు.

# యువతపై సోషల్ మీడియా ప్రభావం

నిడమనూరు, జూన్ 27 (ప్రజాజ్యోతి): దేశంలో సోషల్ మీడియా వాడకం మన నిత్యజీవితంలో ఒక అవసరంగా ఏర్పడింది. ప్రపంచంలో ఏ మూలన ఏమి జరుగుతున్నా వివిధ అంశాలను, ముఖ్యంగా యువతను ఇది గణనీయంగా ప్రభావితం చేస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు మన కమ్యూనికేషన్, మన అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి, సమాచారాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియజేసే అవకాశాలను పెంచుతున్నాయి. కానీ కొన్ని సందర్భాల్లో అవి మానసిక ఆరోగ్యానికి కూడా ప్రమాదాన్ని కలిగిస్తాయి. సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, దాని ఉపయోగంలో ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. సోషల్ మీడియాను రోజుకు 3 గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్‌లకు దారితీయవచ్చు. ఇటీవల ఒక కథనం ప్రకారం 2024లో, భారతదేశంలో సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరిగిందని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగిస్తున్న వారిలో భారతదేశం వాటా 32.2% అంటే 46 కోట్ల మంది మనదేశంలో సోషల్ మీడియా వినియోగదారులున్నారు.




**-సామాజిక అవగాహన కోసమైనప్పటికి..**

సోషల్ మీడియా సామాజిక, రాజకీయ, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి ఒక శక్తివంతమైన సాధనం. భారతీయ యువతలో ఇవి గణనీయమైన ఫాలోయింగ్ కలిగి ఉన్నాయి. ఈ ప్లాట్‌ఫారమ్‌లు యువ వ్యాపారవేత్తలకు ఉత్పత్తులను, సేవలను విక్రయించడానికి మార్కెట్‌ను అందిస్తాయి. ఫ్రీలాన్సింగ్ ఎకానమీ, లింక్డ్‌ఇన్ వంటి సైట్‌లు, అప్‌వర్క్ వంటి ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌లు యువతకు ఫ్రీలాన్స్ వర్క్, పని చేసే అవకాశాలను కనుగొనడంలో సహాయపడతాయి. యూట్యూబ్, బ్లాగింగ్, వ్లాగింగ్, మార్కెటింగ్ చేస్తూ డబ్బును సంపాదిస్తున్నారు.

సోషల్ మీడియా భారతీయ యువతకు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, దాని ఉపయోగంతో అనేక ముఖ్యమైన ప్రతికూలతలు, సవాళ్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు మానసిక ఆరోగ్య సమస్యలు (డిప్రెషన్) సోషల్ మీడియాను రోజుకు 3 గంటలకన్నా ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఆందోళన, డిప్రెషన్ భావాలకు దారితీయవచ్చు. ఇతరులు వారి జీవన శైలిలతో తమ జీవితాలతో పోలిక వల్ల తాము తక్కువ అనే స్థాయికి జీవితాలు దిగజారుతున్నాయి. సైబర్ మోసాలు, బెదిరింపు భారతీయ యువత ఆన్‌లైన్ వేధింపులకు, బెదిరింపుల వల్ల తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నారు. దీని వాడకం వ్యసనంగా మారి మన రోజువారీ కార్యకలాపాలకు, బాధ్యతలపై ప్రభావితం చేస్తుంది.

**-తప్పుడు సమాచారం వ్యాప్తి**

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని వేగంగా వ్యాప్తి చేయగలవు, ఇది అపోహలకు, కొన్నిసార్లు ప్రమాదకరమైన చర్యలకు దారితీస్తుంది. ఈ మధ్య మనుషుల మధ్య కమ్యూనికెషన్ తగ్గి వర్చువల్ కమ్యూనికేషన్‌పై అతిగా ఆధారపడటం అనేది ఎక్కువ అయింది. ఇది మనలను సామాజికంగా ఒంటరిగా మన చుట్టూ ఉన్న బంధాలను విచ్ఛిన్నం చేస్తుంది సోషల్ మీడియా నోటిఫికేషన్‌లు విద్యార్థులను వారి చదువుల నుండి దూరం చేస్తుంది. అర్ధరాత్రి సోషల్ మీడియా వినియోగం నిద్రకు అంతరాయం కలిగించి, విద్యార్థులపై ప్రతికూల ప్రభావితం చేస్తుంది. దీనిని అధికంగా ఉపయోగించడం వల్ల మనం అధ్యయనం చేయాల్సిన స్కిల్స్, మనలో ఉత్పాదకత పెంచగల నైపుణ్యం అభివృద్ధి వంటివాటిపై వెచ్చించాల్సిన విలువైన సమయాన్ని వృధా చేసుకోవడమే అవుతుంది. యువతను ఆకర్షించే విధంగా ఆన్లైన్ గేమ్స్, ఆన్‌లైన్ స్కామ్‌లు వలలో పడి, వారిపై తీవ్ర మానసిక ఒత్తిడికి కారణం అవుతుంది, అదేగాక ఆత్మహత్యల దిశ గానో, సైకోటిక్ బిహేవియర్ పెరిగి సమాజానికి యువతే ప్రమాదకారి అయ్యే విధంగా చేస్తుందనడంలో సందేహం లేదు.